సదరం.. దారుణం

మొదటిపేజీ తరువాయి...

సౌకర్యాన్ని కల్పిస్తున్నది. ఇటీవలే దానిని 5 శాతానికి పెంచింది. అందుకోసం దివ్యాంగ అభ్యర్థులు సదరం (సాఫ్ట్‌వేర్ అసెస్‌మెంట్ ఆఫ్ డిసేబుల్డ్ ఫర్ ఆక్సెస్ రిహాబిలిటేషన్, ఎంపవర్‌మెంట్) నుంచి వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్లను పొందాల్సి ఉంటుంది. జిల్లా దవాఖానలు, బోధనా వైద్యశాలల్లో సంబంధిత విభాగంలోని వైద్య నిపుణులతో పరీక్షలను నిర్వహించి వైకల్యాన్ని నిర్ధారిస్తున్నారు. కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో వైద్యులు సదరం సర్టిఫికెట్ల జారీలో నియమ నిబంధనలేమీ పాటించడంలేదని తెలుస్తున్నది. జిల్లాస్థాయిలోని వైద్యులు చేతివాటం ప్రదర్శిస్తూ అనర్హులకు సైతం వైకల్య నిర్ధారణ పత్రాలను జారీ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వ పథకాలు, విద్యా, ఉద్యోగావకాశాల్లో నిజమైన అర్హులకు అవకాశాలు అందకుండా పోయి, తీవ్ర అన్యాయం వాటిల్లుతున్నది.

మెడికల్ బోర్డుల పరీక్షల్లో వెలుగులోకి..

తాజాగా చేపడుతున్న ఉద్యోగ భర్తీ ప్రక్రియలో సదరం సర్టిఫికెట్ల బాగోతం ఒక్కొక్కటీ వెలుగు చూస్తున్నది. ఉద్యోగ నియామకం సందర్భంగా దివ్యాంగ కోటా అభ్యర్థులకు సంబంధిత మెడికల్ బోర్డుల

సదరం క్యాంపునకు హాజరైన దివ్యాంగులు

ద్వారా మరోసారి వైకల్య నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం పరిపాటి. సాధారణంగా హియరింగ్ హ్యాండీకాప్డ్ (హెచ్‌హెచ్) అభ్యర్థులకు కోఠి ఈఎన్టీ, విజువల్ హ్యాండీకాప్డ్ (వీహెచ్)కు సరోజినీ దవాఖాన, ఆర్థోపెడిక్ హ్యాండీకాప్డ్ (ఓహెచ్) వారి కోసం గాంధీ, ఉస్మానియా దవాఖానల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగానే అనేక మంది అభ్యర్థులు తిరస్కరణకు గురవుతున్నారు. సదరం సర్టిఫికెట్లలో 70-80 శాతం వైకల్యమున్నా, తాజాగా మెడికల్ బోర్డుల పరీక్షల్లో కనీస అర్హతకు గల వైకల్యం కూడా నిర్ధారణ కాలేకపోతున్నారంటే ఎంత ఇష్టారాజ్యంగా జారీ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇందులోనూ మరీ ముఖ్యంగా హెచ్‌హెచ్ క్యాటగిరీలో సగానికి పైగా సదరం సర్టిఫికెట్లు తిరస్కరణకు గురవుతుండటం గమనార్హం.

ఆడియాలజిస్టుల కొరత

వివిధ జిల్లా దవాఖానల్లో ఆడియాలజిస్టులు లేక కొందరు ఈఎన్టీ వైద్యులే చేతివాటం ప్రదర్శిస్తూ తప్పుడు వైకల్య ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తున్నారని వికలాంగుల హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగ నియామకాలకు సంబంధించి మాత్రమే మెడికల్ బోర్డులతో మరోసారి పరీక్షలను నిర్వహిస్తున్నారని, కానీ ఇతర ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర అంశాల్లో కేవలం సదరం సర్టిఫికెట్లను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటున్నారని వారు పేర్కొంటున్నారు. ఫలితంగా తప్పుడు సదరం సర్టిఫికెట్ల జారీ వల్ల అర్హులకు నష్టం వాటిల్లుతున్నదని ఆ సంఘాల నేతలు వాదిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.

అమెరికాలో కల్లూరు విద్యార్థి మృతి

పెనుబల్లి, జూన్ 30: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్నకోరుకొండికి చెందిన కిరణ్.. అమెరికాలో మరణించాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. నవంబర్‌లో అమెరికా వెళ్లిన అతడు.. అక్కడి మిస్సోరీ స్టేట్‌లో శ్యాండిల్ ఎస్ టౌన్‌లో ఉంటూ ఎంఎస్ చదువుతున్నాడు. ఆదివారం కిరణ్ తాను నివసిస్తున్న ప్రదేశానికి సమీపంలో ఈత కొట్టేందుకు ముగ్గురు మిత్రులతో కలిసి వెళ్లాడు. 8 అడుగుల లోతు ఉన్న ఈత కొలనులోకి అంతా దిగారు. పూర్తి లోతుకు వెళ్లిన కిరణ్.. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. మిత్రులకు కూడా ఈత రాకపోవడంతో కిరణ్‌ను కాపాడలేకపోయారు. కిరణ్ తండ్రి లక్ష్మణరాజు గతంలో చనిపోగా అతడి తల్లి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన కిరణ్ చనిపోయినట్టు సమాచారం అందడంతో కుటుంబంలో విషాదం నెలకొన్నది. మృతదేహం అమెరికా నుంచి స్వగ్రామమైన చిన్నకోరుకొండి గ్రామానికి గురువారం వస్తుందని కుటుంబసభ్యులు తెలిపారు.

రాష్ట్రానికి పొంచిఉన్న డెంగ్యూ ముప్పు

మొదటిపేజీ తరువాయి...

కల్పించాలని చెప్పింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ, వైద్యారోగ్యశాఖ గానీ పెద్దగా స్పందించిన దాఖలాలు కనిపించటం లేదు. డెంగ్యూని నియంత్రించాలంటే దోమల నివారణ చర్యలు చేపట్టడంతోపాటు ట్రాకింగ్, టెస్టింగ్, ట్రీటింగ్ కోసం దవాఖానల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. కానీ ప్రభుత్వం పారిశుద్ధ్యంపై గానీ, దోమల నివారణపైగానీ, దవాఖానల బలోపేతం పైగానీ దృష్టిపెట్టలేదు. కేవలం వానకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో ఒక ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకొన్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వెయ్యికిపైగా కేసులు నమోదైనట్టు సమాచారం.

'స్పెషల్ డ్రైవ్' ఊసేలేదు

డెంగ్యూతోపాటు టైఫాయిడ్, మలేరియా వంటి దోమకాటు నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాల్సి ఉంటుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వానకాలం మొదలయ్యే సమయంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కింద స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఏటా జూన్‌లో గ్రామాలు, పట్టణాల్లోని మురుగు కాలువలను శుభ్రం చేయటం, వారానికి ఒక సారి నిల్వ ఉన్న నీటిని తొలగించటం, చెట్లు, పొదలను తీసేయటం, పాడైపోయిన, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలిగించటం లాంటి కార్యక్రమాలు నిర్వహించింది. ఇందుకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసింది. దాంతో సత్ఫలితాలు వచ్చాయి. దోమల నియంత్రణ ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు కూడా తగ్గాయి. ఉదాహరణకు.. 2019లో దాదాపు 13 వేల డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2020లో 2,173 కేసులు, 2021లో 7,135 కేసులు, 2022లో 8,972 కేసులు, 2023లో దాదాపు 5 వేల కేసులు నమోదయ్యాయి. అయితే ప్రభుత్వం ఈ ఏడాది స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించటం లేదు. మరోవైపు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. పర్యవేక్షణ లోపం కారణంగా పారిశుద్ధ్యం లోపించింది. దవాఖానల్లోనూ డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలకు సరిపడా కిట్లు లేవని సమాచారం.

వైద్య పరీక్షలే కీలకం

డెంగ్యూ నిర్ధారణలో వైద్య పరీక్షలే కీలకమని వైద్యులు చెప్తున్నారు. ప్లేట్‌లెట్ కౌంట్, డెంగ్యూ స్ట్రిప్ టెస్ట్, సీరమ్ టెస్ట్‌తోపాటు ఐజీఎం పరీక్ష కూడా చేయించాలని స్పష్టం చేస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులకు 20 వేల వరకు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గినా నష్టంలేదని, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి 50 వేల వరకు తగ్గినా ఇబ్బంది లేదని నిపుణులు చెప్తున్నారు. ప్లేట్‌లెట్ల సంఖ్య 20 వేల కంటే దిగువకు పడిపోతే ప్రమాదకరమని, 15 వేల కన్నా తగ్గితే ప్రాణాలకే ముప్పు అని హెచ్చరిస్తున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ దవాఖానలు ప్రజలను దోచుకుంటాయని, ప్లేట్‌లెట్ల సంఖ్య కొంత తగ్గినా ఐసీయూలో చికిత్స అంటూ భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయని చెప్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక సదుపాయాలు కల్పించటంతో పాటు ప్రైవేట్ దవాఖానలను నియంత్రించాలని కోరుతున్నారు.

జాగ్రత్తలు అవసరం

దోమల నియంత్రణ, వ్యాధుల నివారణకు ప్రభుత్వంతోపాటు ప్రజలు సైతం జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెప్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి వారం డ్రై డే పాటించాలని సూచిస్తున్నారు. రాత్రితోపాటు పగటిపూట కూడా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగా స్కూళ్లలో జాగ్రత్తలు అవసరమని సూచిస్తున్నారు.

మంచాల తహసీల్‌లో
నకిలీ సర్టిఫికెట్లు జారీ

- కంప్యూటర్ ఆపరేటర్ చేతివాటం
- మీసేవ నిర్వాహకుడితోపాటు మరో ఇద్దరు
- తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు

కంప్యూటర్ ఆపరేటర్ సురేశ్

మంచాల, జూన్ 30 : రంగారెడ్డి జిల్లా మంచాల తహసీల్దార్ కార్యాలయంలో నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తూ అడ్డంగా దొరికారు అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ సురేశ్. ఇతనితోపాటు హైదరాబాద్ నగరంలోని మీసేవ నిర్వాహకుడు, మరో ఇద్దరితో కలిసి నకిలీ సర్టిఫికెట్లను సృష్టిస్తున్న విషయాన్ని తహసీల్దార్ బయటపెట్టారు. వివరాలు ఇలా.. మంచాల తహసీల్దార్ కార్యాలయంలో సురేశ్ నిరుడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా చేరాడు. హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉన్న మీసేవ నిర్వాహకుడైన రాజు, మరో ఇద్దరితో సురేశ్ కుమ్మక్కై స్థానికేతరులకు నకిలీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తూ అక్రమార్జనకు పాల్పడ్డాడు. అందుకుగాను ఒక్కో సర్టిఫికెట్‌కు వెయ్యి నుంచి 5వేల వరకు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. వనస్థలిపురం మీసేవ కేంద్రం నుంచి ఒకే ఫోన్ నంబర్‌పై సర్టిఫికెట్లు జారీ కావడంపై తహసీల్దార్ ఆరా తీయగా ఈ బాగోతం బయటపడింది. గత శనివారం నుంచి సురేశ్ సెలవు పెట్టి వెళ్లినట్టు తెలిసింది. మండలంలో 10 రోజులుగా 57 మందికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అక్రమంగా జారీ అయినట్టు గుర్తించారు. తహసీల్దార్ ఫిర్యాదుతో కంప్యూటర్ ఆపరేటర్ సురేశ్‌తోపాటు మీసేవ నిర్వాహకుడిపై మంచాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తహసీల్దార్ తెలిపారు.

పాలిటెక్నిక్‌లో 8041 సీట్లు ఖాళీ

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): పాలిటెక్నిక్ కాలేజీలలో సీట్ల భర్తీకి పాలిసెట్-2024 తొలి విడుత కౌన్సెలింగ్ ఆదివారంతో ముగిసింది. 113 పాలిటెక్నిక్ కాలేజీలలో 28,931 సీట్లు ఉండగా, కౌన్సెలింగ్ ద్వారా 20,890 సీట్లు భర్తీ అయ్యాయి. 8,041 సీట్లు భర్తీ కాలేదని పాలిసెట్ అడ్మిషన్ కన్వీనర్ తెలిపారు. మొత్తం సీట్లలో కేవలం 72.21%మాత్రమే భర్తీ అయ్యాయాని పేర్కొన్నారు. ఇందులో 57 ప్రభుత్వ కాలేజీలలో కూడా 1941 సీట్లు, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలో 6,100 సీట్లు భర్తీ కాలేదని వెల్లడించారు. 4 పాలిటెక్నిక్ కాలేజీలలో 100% సీట్లు భర్తీ అయినట్టు కౌన్సెలింగ్ అధికారులు తెలిపారు. ఇందులో 3 ప్రభుత్వ కాలేజీలు, ఒకటి ప్రైవేటు కాలేజీ ఉందని పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 658 సీట్లు భర్తీ అయ్యాయని చెప్పారు. సీట్లు పొందిన అభ్యర్థులు కాలేజీలలో సెల్ఫ్ రిపోర్టింగ్‌కు, ఫీజు చెల్లింపునకు ఈనెల 4 వరకు గడువు విధించామని పేర్కొన్నారు. తుది విడుత కౌన్సెలింగ్ ఈ నెల 13 నుంచి 16 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. 15 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వివరాలకు https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సివిల్స్‌లో శిక్షణ

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు -2025 కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేడెట్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు జూలై 7 వరకు గడువు పొడిగించామని తెలిపారు. వివరాలకు http://studycircle.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

'పదోన్నతుల్లో ఎస్జీటీ ఖాళీలన్నీ చూపించాలి'

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ): ఎస్జీటీ క్యాటగిరీ ఉపాధ్యాయ ఖాళీలన్నీ బదిలీలకు చూపించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఖాళీలను పూర్తి స్థాయిలో చూపించకుండా జరిపే బదిలీలు ఎవరి ప్రయోజనం కోసమని ప్రశ్నించింది. షెడ్యూల్‌లో లేని నిబంధనను ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే అమలుచేయటం గందరగోళానికి గురిచేస్తున్నదని విమర్శించింది. కోర్టు కేసులను బూచిగా చూపి వేల సంఖ్యలో ఉండే ఎస్జీటీలకు ఆప్షన్ గడువును ఒక్క రోజే ఇచ్చి హడావుడిగా ముగించాలని చూడటం సమంజసం కాదని వాపోయింది.

ప్రియుడి వేధింపులు తాళలేక

భార్యాభర్తల ఆత్మహత్యాయత్నం • భార్య మృతి.. ప్రాణాపాయ స్థితిలో భర్త

నెల్లికుదురు, జూన్ 30: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి శివారు పెద్దతండాకు చెందిన బానోత్ నీలమ్మ (36)తో అదే తండాకు చెందిన బానోత్ వీరన్నతో వివాహేతర సంబంధం కొనసాగుతున్నది. ఈ విషయంలో భార్యాభర్తలకు గొడవలు జరుగగా.. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టారు. బానోత్ వీరన్న మరోసారి నీలమ్మ జోలికి రావొద్దని తీర్మానం చేశారు. కానీ.. వీరన్న తన ప్రవర్తన మార్చుకోకుండా నీలమ్మను తరచూ వేధించేవాడు. ఈ నెల 29న వీరన్న నీలమ్మ ఇంటికి వచ్చి గొడవ చేశాడు. తండాలో అసభ్యకరంగా ప్రచారం చేశాడు. దీంతో అవమానం భరించలేక నీలమ్మ, ఆమె భర్త భద్రు ఆదివారం ఉదయం పురుగుల మందు తాగారు. స్థానికులు ఇద్దరిని స్థానిక దవాఖానకు తీసుకెళ్లగా నీలమ్మ మృతి చెందింది. భద్రు చికిత్స పొందుతున్నాడు.



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 10.45,2.15,5.30,9.15

దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్(3డి తెలుగు) 8.00,11.40,3.20,7.00,10.30 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.40,3.20,7.00,10.30

సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.30

మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

తారకరామ 70 - కాచిగూడ(3డి తెలుగు) 10.45,2.15,5.45,9.15

మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రశాంత్ - సికింద్రాబాద్

అంజలి ఎ/సి- సికింద్రాబాద్

Fully Renovated

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్

8.30,12.05,3.40,7.15,10.40

3డి: 8.40,12.15,3.50,7.15,10.50

మహాలక్ష్మి 35 - కొత్తపేట్

ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

సాయిరంగ - మియాపూర్

విజేత ఎ/సి - బోరబండ

సుష్మ ఎ/సి - వనస్థలిపురం

సంపూర్ణ 70 - వనస్థలిపురం

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ

వైజయంతి - నాచారం

సూపర్ ఎ/సి - బాలాపూర్

ఆరాధన ఎ/సి - తార్నాక

జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం

అలంకార్ - లంగర్‌హౌస్

సాయిపూజ ఎ/సి - సూరారం

రంగ ఎ/సి - జీడిమెట్ల

భుజంగ ఎ/సి - జీడిమెట్ల

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

శివశక్తి 70 ఎ/సి - కాప్రా

శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్

BR హైటెక్ ఎ/సి - మాదాపూర్

శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్

శ్రీరమణ 35 ఎ/సి - అంబర్‌పేట్

శ్రీరాములు ఎ/సి - మూసాపేట్

రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ

తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్

MRR సాయిరాం - పోచంపల్లి

గణేష్ 70 ఎ/సి - శంషాబాద్

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్

వెంకటసాయి ఎ/సి - కీసర

శివరంజని - ఇస్నాపూర్

రాఘవేంద్ర - బీబీనగర్

శెట్టిసినిమాస్ - చౌదరిగూడ

మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం

వెంకటేశ్వర - గుమ్మడిదల

సెన్వేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ) రామకృష్ణ 35 - అబిడ్స్ (3డి హిందీ)

3డి తెలుగు వెర్షన్

కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్

MYTHRI జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్

మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్

శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి

మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్

సెన్వేషన్ సినిమాస్ - ఖైరతాబాద్

SVC సంగీత - ఆర్.సి.పురం

SVC ఈశ్వర్ - అత్తాపూర్

VLS శ్రీదేవి - చిలకలగూడ

నర్తకి 70 ఎ/సి - అల్వాల్

వరంగల్ బిల్లా

పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాఖిక - వరంగల్ (3డి తెలుగు)
వెంకట్రామ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
అమృత ఎ/సి - హన్మకొండ
అశోక - హన్మకొండ (3డి)
భవాని 70 ఎ/సి - కాజీపేట్
శాంభవి 70 ఎ/సి - కాజీపేట్
దేవి - జనగాం (3డి తెలుగు)
స్పర్శ కళామందిర్ - జనగాం
ముకుంద్ - మహబూబాబాద్
సూర్యకళామందిర్ - మహబూబాబాద్(3డి తెలుగు)
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
కాకతీయ ఎ/సి - పరకాల
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
అశ్విని కళామందిర్ - తొర్రూర్
బాలాజీ ఎ/సి - ములుగు
విజికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్యకళామందిర్ - నేక్కొండ
నారాయణ - హసన్‌పత్తి
లక్ష్మీ 70 ఎ/సి - మరిపెడ
పవన్‌సినిమా - రాయన్‌కమలాపూర్
మోహన్ ఎ/సి - కేసముద్రం
తిరుమల ఎ/సి - పాలకుర్తి
భారతీయ - వర్ధన్నపేట్
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
శ్రీలక్ష్మీ 70 ఎ/సి - డోర్నకల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం జిల్లా

శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరామ్ - ఖమ్మం (3డితెలుగు)
తిరుమల - ఖమ్మం (3డి)
సిఎన్‌సినిమా - ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం (3డి)
SVC పూర్ణ - కొత్తగూడెం(3డి తెలుగు)
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
తొర్ ఎ/సి - పాల్వంచ
ఉదయభాస్కర్ - భద్రాచలం(3డి తెలుగు)
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లలిత 70 ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
శాంతి 70 ఎ/సి - మధిర
పీతారాము - మణుగూర్(3డి)
సాయిబాలజీ - నేలకొండపల్లి
లక్ష్మీనర్సింహా - ఎన్కూరు
శ్రీదుర్గ కళామందిర్ - బోనకల్
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
బాలాజీ ఎ/సి - దమ్మపేట
వెంకట్రామ - తాళ్లాడ
జగదాంబ - వెంకటాపురం
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు

కరీంనగర్ జిల్లా

మమత - కరీంనగర్(3డి)
వెంకటేశ్వర - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్(3డి)
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తా2ఎ ఎ/సి - కరీంనగర్
శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
బాలాజీ - జగిత్యాల (3డి)
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
న్యూఅశోక - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల(3డి)
మిమల ఎ/సి - సిరిసిల్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట
సంగీత ఎ/సి- పెద్దపల్లి (3డి)
శపరామకృష్ణ - వేములవాడ
నటరాజ్ - హుజూరాబాద్
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్ (3డి తెలుగు)
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్(హిందీ)
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
దర్శన్ - కామారెడ్డి (3డి తెలుగు)
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ ఎ/సి - భీంగల్
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
పరమేశ్వరి - బిచుకుంద
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్ జిల్లా

ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్ (3డితెలుగు)
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
శ్రీరామ - వనపర్తి (3డి)
SVC సినిమాస్ - గద్వాల్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
SVC సినిమాస్ - గద్వాల్(3డి తెలుగు)
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటరమణ - మక్తల్
శ్రీమాధవ్ ఎ/సి- ఐజా
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
వసయాంభ - ముక్తిపాడు
వెంకటేశ్వర స్క్రీన్1 - అమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నల్గొండ జిల్లా

తిరుమల 70 ఎ/సి - నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ (3డి)
శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ (3డి తెలుగు)
రంగ 70 ఎ/సి - కోదాడ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెచ్‌తీర్ ఎ/సి - కోదాడ
పద్మంధర ఎ/సి - భువనగిరి
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
పద్మ 70 ఎ/సి - సూర్యాపేట్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - హుజూర్‌నగర్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
మల్లేశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామర్లచర్ల
వెంకటరాము - నేరేడ్‌చర్ల
భుజన 70 ఎ/సి - చిట్యాల
సత్యనారాయణ - చండూర్
వెంకటేశ్వర - వలిగొండ
విజయలక్ష్మి ఎ/సి - నాంపల్లి

ఆదిలాబాద్ బిల్లా

పటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
పటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్ (హిందీ)
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల(3డితెలుగు)
నారాయణ - నిర్మల్ (2డి తెలుగు)
తిరుమల ఎ/సి - నిర్మల్
SVC జెమిని - మంచిర్యాల(3డి తెలుగు)
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
మహానంద - లక్సెట్టిపేట్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
రాఘవేంద్ర - జెన్నారం

మెదక్ జిల్లా

సాయిదత్త 70 - మెదక్(3డితెలుగు)
పివిమ్